


# రైతుకు భారీ నష్టం

## ప్రమాదవశాత్తు అంటుకున్న పత్తి

**300 నుంచి 400 క్వింటాళ్ల పత్తి అగ్నికి ఆహుతి.**

**గుండెలు పగిలేలా రోదిస్తున్న రైతు కుటుంబం.**

**ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు.**

**సహాయక చర్యల్లో పాల్గొన్న బెజ్జంకి పోలీస్ సిబ్బంది.**

జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో శనివారం బండి అనిల్ అనే రైతు ఆరుబయట పత్తి ఆరబోయడంతో, ప్రమాదవశాత్తు నిప్పు రవ్వ పడడంతో, ఆరుగాలం కష్టించి పండించిన సుమారు 300 నుంచి 400 క్వింటాళ్ల పత్తి మంటలకు ఆహుతి కావడంతో, రైతు కుటుంబం గుండెలు పగిలేలా ఆరోదిస్తున్నారు. మంటలు అంటుకున్న విషయాన్ని గ్రహించిన చుట్టుపక్కల వారు, మరియు స్థానిక పోలీస్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడం జరిగింది. అప్పటికే జరగాల్సిన భారీ నష్టం జరగడంతో, రైతు కుటుంబం తీవ్రంగా నష్టపోయారు. అధికారులు రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



జహుస్నాబాద్, జనత న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న శతజయంతి ఉత్సవాలు, బస్ యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవనంలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.సభకు భారత జాతీయ మహిళా సమాఖ్య సిద్ధిపేట జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, రాష్ట్ర సమితి సభ్యురాలు మంచాల రమాదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సిపిఐ శతజయంతి సందర్భంగా నవంబర్ 17న కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్‌లో ప్రారంభమయ్యే బస్ యాత్ర ఖమ్మంలో ముగుస్తుందని తెలిపారు. ఈ యాత్రకు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళవేని శంకర్ నాయకత్వం వహిస్తారని పేర్కొన్నారు.సిపిఐ స్థాపన నుంచి దేశంలోని కార్మిక, రైతాంగ, పేద ప్రజల కోసం పార్టీ ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు చేసినట్లు వారు గుర్తుచేశారు. సిపిఐ నాయకుల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,కనుకుట్ల శంకర్,భారత జాతీయ మహిళా సమాఖ్య నాయకురాల్లు పోగుల నవ్య,కనుగుడ్ల వెంకటలక్ష్మి,నేర్నాల సంగీత,జాగిరి లక్ష్మి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్,సిద్దిపేట జిల్లా భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు బెక్కంటి సంపత్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పుదరి రఘుపతి,పిట్టల మెగిలయ్య,కొలుగూరి కోమురయ్య,కాల్వల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల, జనతా న్యూస్: కోరుట్ల పట్టణంలో జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి జన్మదిన వేడుకల్లో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొనగా వారితో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశలు ఆకాంక్షలకు ప్రత్యేకంగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం స్వీట్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని అభివృద్ధి సంక్షేమం నిబద్ధత పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని అందులో భాగంగానే గత పది సంవత్సరాలుగా ఎదురుచూసిన నూతన రేషన్ కార్డుల ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అర్హులైన ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని అందులో భాగంగానే ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గానికి సుమారు 3500 ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడు మీ వెంట ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజాసేవలో నిండు నూరేళ్లు కొనసాగాలని మనసారా కోరుకుంటున్నట్లు జువ్వాడి కృష్ణారావు,తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జేట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏంబేరి సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, చిట్పల్లి రంజిత్ గుప్తా పుప్పాల ప్రభాకర్, ఎతిరాజం నర్సయ్య గోడికె రాములు తేడ్డు విజయ్, చిట్యాల లక్ష్మీనారాయణ నవీన్,ఆయుబ్, నవీన్,నవీద్, సంఘ లింగం సరికల్ల,నరేష్ పుల్లూరు వెంకటేష్ గౌడ్ రాజోజి భూమయ్య,గడ్డం వెంకటేష్ గౌడ్ పోతగంటి శంకర్ గౌడ్ హరీష్ రాంచందర్ రావు చిలువేరి విజయ్, నేమూరి భూమయ్య, పెండం సురేష్, మ్యాదరి లక్ష్మణ్ దువ్వాక అరుణ్,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం



చిగురుమామిడి, జనత న్యూస్: మాజీ జడ్పీటీసీ అందే స్వామి, ఇందుర్తి మాజీ సర్పంచ్ అందే స్వరూప కుమారుడు సంతోష్‌తో, ఓగులాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బోయిని శంకరయ్య కుమార్తె ధీక్షికల వివాహం ముల్కనూర్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహానికి పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు,హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన హుస్నాబాద్ విద్యార్థులు



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన బెల్ట్ టెస్ట్ ప్రోగ్రాంలో స్థానిక విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో పాల్గొన్న పలువురు విద్యార్థులు తమ తమ బెల్ట్ గ్రేడింగ్‌లో విజయాలు సాధించారు. యెల్లో బెల్ట్ విభాగంలో ఏ. మనస్విని,ఏ. రోహిత్,ఆర్యన్ రెడ్డి,అర్జున్ రెడ్డి నలుగురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అదే విధంగా చేయితేన్య (పర్పుల్ బెల్ట్), తన్మశ్రీ (బ్రౌన్ బెల్ట్), హర్షన్ రెడ్డి (బ్లాక్ బెల్ట్) విజయాలను సాధించారు.ఈ సందర్భంలో కరాటే మాస్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ...కరాటే వంటి క్రీడలు పిల్లల ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా ఈ నైపుణ్యాలకు ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు.విద్యార్థులకు బెల్ట్‌లను ఫంకోషి షోటోఖాన్ కరాటే-డు అసోసియేషన్ ఆఫ్ ఇండియా గ్రాండ్ మాస్టర్ రచ్చ శ్రీను బాబు, మాస్టర్ నర్సంపేట్ ఆధ్వర్యంలో ప్రదానం చేశారు.ఈ విజయాలతో హుస్నాబాద్ కరాటే క్లబ్ ప్రతిష్ఠ మరింతగా పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# హుస్నాబాద్‌లో ఏబీవీపీ విద్యార్థుల అరెస్ట్

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలంటూ డిమాండ్




హుస్నాబాద్, జనత న్యూస్: రాష్ట్ర ఏబీవీపీ పిలుపు మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించిన ఏబీవీపీ విద్యార్థులను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రూ.8,500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని... విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. వినతిపత్రం ఇవ్వడాన్ని వెళ్తే అడ్డుకోవడం ప్రజాస్వామ్యమని విమర్శించారు.వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు చరణ్, రాహుల్, రాజు, అంజి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అడ్లగట్ట సురేష్ ఏకగ్రీవ ఎన్నిక



కోరుట్ల, జనతా న్యూస్: కోరుట్ల పట్టణంలోని మె-ుబైల్ వ్యాపారుల సంక్షేమం కోసం ఏర్పాటైన కోరుట్ల సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అడ్లగట్ట సురేష్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని 65 సెల్ పాయింట్ల వ్యాపారులు పాల్గొన్న సమావేశంలో నూతన కమిటీని ప్రకటించినట్టు కోణార్క్ సెల్ పాయింట్ యజమాని మార్త.శివకుమార్ మీడియాకు తెలిపారు.అసోసియేషన్ సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో ఎం.డి. అబ్రార్ హుస్సేన్ ఉపాధ్యక్షుడిగా,గుండా రమేశ్ ప్రధాన కార్యదర్శిగా, గాజుల మధు కోశాధికారిగా,ఎ.ఎ. అఫ్జల్ సహాయక కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. నూతన అధ్యక్షుడు అడ్లగట్ట సురేష్ మాట్లాడుతూ.సెల్ పాయింట్ల వ్యాపారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సంఘం బలంగా నిలబడుతుందన్నారు. సభ్యుల హక్కుల పరిరక్షణకు అండగా ఉంటామన్నారు. కోరుట్లలో మొబైల్ వ్యాపార రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని అన్నారు.

